క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో నిర్వహించే మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 6గంటల నుంచి 9గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో ఏఈ రాజుల సతీష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

తుర్కపల్లి : మండల కేంద్రంలోని 33/11కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా తుర్కపల్లి, వాసాలమర్రి గ్రామాల్లో శుక్రవారం మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏఈ భిక్షపతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

కొనుగోలు కేంద్రం పరిశీలన

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని శివారెడ్డి గూడెం, ఇంద్రియాల గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం అదనపు కలెక్టర్ వీరారెడ్డి పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లలో జాప్యం జరుగుతుండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం తూకాలను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఆర్ఐ గుత్తా వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పలువురు ఎస్ఐలు బదిలీ

ఆలేరు : ఆలేరు ఎస్ఐ రజినికర్‌ను ఉప్పల్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేస్తూ రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో ఇంకా ఎవరిని నియమించలేదు.

యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట పట్టణ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న అనిల్ కుమార్‌ను భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేస్తూ రాచకొండ కమిషనర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్సై అనిల్ కుమార్ స్థానంలో ఇంకా ఎవరిని నియమించలేదు. యాదగిరిగుట్ట ఎస్‌హెచ్‌ఓ కింద విధులు నిర్వహించిన ఎస్సై అనిల్ కుమార్ భువనగిరి రూరల్ ఎస్‌హెచ్‌ఓగా విధులు నిర్వహించనున్నారు.

అడ్డగూడూరు : అడ్డగూడూరు ఎస్ఐ నాగరాజును హైదరాబాద్‌లోని మీర్‌పేట పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. కమిషనరేట్‌లో విధులు నిర్వహిస్తున్న వెంకట్‌రెడ్డి బదిలీపై ఇక్కడకు రానున్నారు.

బాధ్యతల స్వీకరణ

భువనగిరి : భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా ఎం. అనిల్‌కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. యాదగిరిగుట్ట ఎస్సైగా విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ ఎస్‌హెచ్‌ఓగా విధులు నిర్వహించిన సుధాకర్ కొద్ది రోజుల క్రితం బదిలీ అయ్యారు.

ఉపాధిహామీ కూలీలకు రూ.600 వేతనం ఇవ్వాలి

ఆత్మకూరు(ఎం) : ఉపాధిహామీ కూలీలకు రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి అన్నారు. అన్నారు. గురువారం మండలంలోని కప్రాయపల్లిలో ఉపాధిహామీ పనుల చేస్తున్న కూలీలను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఉపాధిహామీ కూలీల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30న కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ధర్నాను విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో చేతి వృత్తిదారుల మండల కన్వీనర్ వేముల భిక్షం, నాయకులు పొనగాని భిక్షపతి, ఎండి ముజ్జు, శంకర్‌రెడ్డి, బండ ముత్తయ్య, పొనగాని లక్ష్మి, సుగుణమ్మ, స్వప్న, సోమయ్య పాల్గొన్నారు.

కారు అద్దాలు పగలగొట్టి చోరీ

యాదగిరిగుట్ట : కారు అద్దాలు పగులగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు సెల్‌ఫోన్లు దొంగిలించిన సంఘటన గురువారం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్‌కు చెందిన పలువురు యువకులు కారులో శ్రీస్వామిని దర్శించుకునేందుకు బుధవారం రాత్రి వచ్చారు. కారును దేవస్థానం బస్టాండ్ వెనుక భాగంలో పార్కింగ్ చేశారు. గురువారం ఉదయం కారులోనే 5 సెల్‌ఫోన్లను పెట్టి, లాక్ వేసి వెళ్లారు. తిరిగి వచ్చే సరికి కారు డ్రైవర్ సీటులోని లెఫ్ట్ సైడ్ అద్దాన్ని పగులగొట్టి, అందులో ఉన్న సెల్‌ఫోన్లు దొంగిలించారు. చోరీపై పట్టణ సీఐ భాస్కర్‌ను వివరణ అడగగా.. తమకు ఏలాంటి ఫిర్యాదు రాలేదని తెలిపారు.

చేనేత రుణాలు మాఫీ చేయాలని వినతి

భూదాన్‌పోచంపల్లి : చేనేత రుణాలు మాఫీ చేయాలని పోచంపల్లి పద్మశాలి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం జిల్లా చేనేత, జౌళిశాఖ ఏడీ శ్రీనివాసరావు, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డికి వేర్వేరుగా వినతిపత్రాన్ని అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో సంఘం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కొంక లక్ష్మినారాయణ, మిర్యాల కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

బొడ్డు సులోచనకు నివాళి

వలిగొండ : మండలంలోని వెల్వర్తికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, మాజీ వైస్ ఎంపీపీ బొడ్డు సులోచన అనారోగ్యంతో మృతి చెందింది. గురువారం బొడ్డు సులోచన మృత దేహాన్ని పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, పాశం సత్తిరెడ్డి, నూతి రమేష్, బద్దం సంజీవరెడ్డి,బత్తిని లింగయ్య, సహదేవ,గరిసె రవి, కంకల కిష్టయ్య, స్వామి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలి

- అదనపు కలెక్టర్ వీరా రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

భువనగిరి : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని మినీ మీటింగ్ హాల్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. త్వరలో పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. జిల్లా కేంద్ర ఆస్పత్రితో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మలేరియా, డెంగ్యూ, విరోచనాలు, టైఫాయిడ్ వంటి వ్యాధులకు సంబంధించిన మందులు, అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి వాటిలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలతో పాటు పాఠశాలలో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని ప్రజల ఆరోగ్యం, భద్రతను రక్షించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. అనంతరం డీఎంహెచ్‌ఓ డాక్టర్ మనోహార్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులకు స్పందించేందుకు 24 గంటల క్విక్ రెస్పాన్స్ టీం ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కేంద్రంలో 24 గంటల పనిచేసేలా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అధికారులు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో శోభరాణి, డీఆర్‌డీఓ నాగిరెడ్డి, డీపీఓ సునంద, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈ కరుణాకర్, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తున్నాం

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో నిర్వహిస్తున్న పనులకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తున్నామని అదనపుకలెక్టర్ వీరారెడ్డి అన్నారు. గురువారం జిల్లా సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమాఖ్య సమావేశంలో పాల్గొని ఆ యన మాట్లాడారు. మహిళా సంఘాలకు రుణాలు ఇప్పటించడం, రుణాలు చెల్లింపులో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ జిల్లాగా ఉండడం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ నాగిరెడ్డి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రేణుక, జెడ్పీ సీఈవో శోభరాణి, ఆర్డీవో కృష్ణారెడ్డి, డీపీవో సునంద పాల్గొన్నారు.

ముంపు బాధితులకు ప్రభుత్వం అండ



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

తుర్కపల్లి : బస్వాపూర్ జలశయం ముంపు బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. గురువారం మండలంలో చొక్ల తండాలో నిర్వహించిన గ్రామసభలో భూములు కోల్పోయిన వారికి ఇచ్చే ప్యాకేజీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముంపు బాధిత కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.7.61లక్షల నగదుతో పాటు ఒక ప్లాట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. భార్యభర్తలకు కలిపి ఒక ప్యాకేజీ 18 ఏళ్లు నిండిన కుమార్తెకు, కుమారుడికి ప్రత్యేకంగా ఒక్కొక్క ప్యాకేజీ అందించనున్నట్లు తెలిపారు. యాదగిరిగుట్ట మండలం దాతరపల్లి గ్రామ శివారు, లప్పనాయక్ తండా సమీపంలో ప్లాట్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. భూములు, ఇళ్లు, చెట్లు, బోర్లు వంటి వాటికి కూడా పూర్తి నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణారెడ్డి, తహసీల్దార్ దేశ్యా నాయక్, ఇరిగేషన్ డీఈ అభిషేక్, మాజీ సర్పంచ్, సరితారామోజీ నాయక్, మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు, రాజరాం నాయక్ పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న మార్కెట్ చైర్‌పర్సన్ విమల

మోత్కూరు : వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్కెట్ కార్యాలయం వెంట నిర్మించిన 10దుకాణ సముదాయాలకు ధరలు సవరించాలని ఉన్నతాధికారులను కోరనున్నట్లు తెలిపారు. దుకాణ సముదాయాలకు మౌలిక సదుపాయాలు, టాయిలెట్స్ నిర్మించాలన్నారు. మార్కెట్‌లోని గోదామ్‌లను అద్దెకు తీసుకున్న వ్యాపారులు అద్దెలు చెల్లించడం లేదని, వాటిని ఖాళీ చేయించేందుకు అధికారులకు ప్రతిపాదనలు పంపాలని నిర్ణయించినట్లు తెలిపారు. గుండాల మార్కెట్‌లో గోదాముల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, పోచం జగన్, ఎండీ సమీర్, నర్సింహ, పాశం వినోద, కొంపెల్లి లలిత, గూడెపు కుమార్, విద్యాసాగర్, ఏడీఏ పద్మావతి, మార్కెట్ కార్యదర్శి ఉమామహేశ్వర్, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యం..అస్తవ్యస్తం



రోడ్డు వెంట పేరుకుపోయిన మురుగు , గుంపులుగా సంచరిస్తున్న పందులు

మోటకొండూర్: పంచాయతీల్లో పాలకవర్గం లేకపోవడంతో గ్రామ పాలన పడకేసింది. పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. ప్రస్తుతం ఏ గ్రామానికి వెళ్లినా మురికి గుంతలు, చెత్తా చెదారంతో నిండిన వీధులు, పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్నాయి. వీధుల్లో చిన్న గుంత ఏర్పడినా పూడ్చేవారే కరువయ్యారు. ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోతోంది. కాగా మండల కేంద్రంలోని ఊర చెరువు వద్ద మురుగు నీరంతా చేరి మడుగును తలపిస్తున్న పట్టించుకోవడం లేదు. దీంతో పందులు, దోమలు స్వైర విహారం చేస్తున్నాయని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చాలని పలువురు కోరుతున్నారు.

ఎరువుల వాడకాన్ని తగ్గించాలి



మాట్లాడుతున్న రాంగోపాల్‌వర్మ

భూదాన్‌పోచంపల్లి : సాగులో ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ రాంగోపాల్‌వర్మ అన్నారు. గురువారం ముక్తాపూర్, రేవనపల్లిలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడిపంటల సాగుపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రవణ్, కీర్తన, మండల వ్యవసాయాధికారిణి శైలజ, ఏఈఓలు శ్వేత, శరీష, పీఏసీఎస్‌మాజీ చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి, వేణు పాల్గొన్నారు.

అహల్యాబాయి హోల్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న మాధురి చంద్ర

భూదాన్‌పోచంపల్లి : రాణి అహల్యాబాయి హోల్కర్‌ను ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని అహల్యాబాయి హోల్కర్ జయంతి ఉత్సవాల కోకన్వీనర్, బీజేపీ మహిళామోర్చ జిల్లా అధ్యక్షురాలు మాధురిచంద్ర అన్నారు. మండలంలోని జలాల్‌పురంలోని స్వామి రామానందతీర్థ గ్రామీణ సంస్థ, పోచంపల్లిలోని చేనేత క్లస్టర్‌లో రాణి రాణి అహల్యాబాయి హోల్కర్ త్రిశతాబ్ది జయంతి వేడుకల సందర్భంగా గురువారం బీజేపీ ఆధ్వర్యంలో చేనేత మహిళా కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ నెల 31న అహల్యాబాయి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఉమాశంకర్, బీజేపీ మండల అధ్యక్షుడు మేకల రవీందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు డబ్బీకార్ సాహేశ్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, చేనేతసెల్ జిల్లా కన్వీనర్ గంజి బస్వలింగం, కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి, మండల కార్యదర్శి విజయ్, లక్కాకుల మాధవి, గీతారెడ్డి పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్‌పై దాడిని ఖండిస్తూ నిరసన



ఆలేరు : నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న ఫొటో, వీడియోగ్రాఫర్లు

సంస్థాన్ నారాయణపురం : మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా మేడిపల్లిలో ఓ పెండ్లి వేడుకలో ఫొటోగ్రాఫర్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ గురువారం మండల ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ మండల అధ్యక్షుడు ఓరుగంటి లింగస్వామి, ఫొటో, వీడియో గ్రాఫర్స్ జిల్లా ఉపాధ్యక్షుడు పాలకూర్ల యాదయ్య, ప్రధాన కార్యదర్శి పాషా, చిలివేరు శంకర్, చిలువేరు శేఖర్, చిలువేరు సాయిబాబా, నీక్ల రాజు, గంగాపురం సాయి గౌడ్,గడ్డం రాజు,మొగుదాల ప్రదీప్, నీక్ల కిరణ్, సాయి, బొంగు మధు, శ్రవణ్, సాయి పాల్గొన్నారు.

ఆలేరు : మేడిపల్లిలో ఫొటోగ్రాఫర్స్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ గురువారం ఆలేరు పట్టణంలో ఫొటోగ్రాఫర్లు నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్ల సంఘం మండల అధ్యక్షులు నర్సింహులు, నరేష్, ప్రభాకర్,శ్రీనివాస్, మధుసూదన్, రాజేష్, అశోక్,వెంగల్‌దాసు, శ్రీకాంత్, వెంకటేష్ పాల్గొన్నారు.

తుర్కపల్లి : మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో ఫొటోగ్రాఫర్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ మండల ఫొటోగ్రాఫర్లు గురువారం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎద్యాన బోయిన రమేష్, ఉపాధ్యక్షురాలు ఏశాల శారద, రమేష్, సత్యనారాయణ యాదవ్, కసర బోయిన నాగరాజు, కళ్యాణ్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మేడ్చల్ జిల్లా మేడిపల్లిలో జరిగిన పెండ్లిలో ఫొటోగ్రాఫర్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం పట్టణ కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో దోర్నాల గణేశ్, చింతల రామకృష్ణ, కేమ విష్ణుమూర్తి, రవ్వ నవీన్, గుద్దేటి పాండు, కృష్ణానందం, లక్ష్మణ్, సిద్దేశ్వర్, బాలరత్నం, జంగయ్య, చెక్క మల్లేశ్, వెంకటాచారి, సందానందం పాల్గొన్నారు.

వ్యవసాయ రంగానికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట



చౌటుప్పల్ : మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు



మోత్కూరులో..

చౌటుప్పల్ : వ్యవసాయ రంగానికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని బీజేపీ మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం పంటలకు మద్దతు ధర పెంచడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో గురువారం పట్టణ కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్, మండల అధ్యక్షులు కడారి కల్పనయాదవ్, కైరంకొండ అశోక్, జిల్లా కార్యదర్శి ఆలె చిరంజీవి, నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, చినుకని మల్లేషం, రిక్కల సుధాకర్‌రెడ్డి,ఊడుగు వెంకటేశం, వనం దనుంజయ్య, కట్ట కృష్ణ, అమృతం దశరథ, కడారి అయిలయ్య, పబ్బతి శేఖర్, దిండు భాస్కర్, కడవేరు పాండు, పాలెం అశోక్, వేణుయాదవ్, గాయత్రిరెడ్డి, రవి, వరగంటి భాను, పర్నె శేఖర్‌రెడ్డి, పోలోజు భాస్కర్, కంచర్ల వెంకట్‌రెడ్డి, బాతరాజు లింగస్వామి పాల్గొన్నారు.

ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

మోత్కూరు : కేంద్ర ప్రభుత్వం పంటలకు మద్దతు ధర పెంచడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ శాఖ అధ్యక్షురాలు చాడ మంజుల, జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, నాయకులు కె.నాగార్జున్‌రెడ్డి, గొరు శ్రీనివాస్, ఏనుగు జితేందర్‌రెడ్డి, పోచం సోమయ్య, నాయకులు కొత్తకొండ ఉషారాణి, సజ్జనం మనోహర్, తిరుమలేష్, శ్రీధర్ గౌడ్, రామచందర్, గంజి రాములు, బిరుదు శ్రీను, గందె ఉపేందర్, అనిల్‌కుమార్, కోటి, మధు పాల్గొన్నారు.

చిర్రగూడూరు వాసికి డాక్టరేట్



ఝాన్సీరాణి

అడ్డగూడూరు : మండలంలోని చిర్రగూడూరు గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతిఅయోధ్యల పెద్ద కూతురు శ్రీరాముల ఝాన్సీ రాణి డాక్టరేట్ లభించింది. గురువారం ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ రమేష్, ప్రొఫెసర్ మాధవరెడ్డి, ప్రొఫెసర్ జ్యోతిల చేతుల మీదగా డాక్టరేట్‌ను అందుకున్నారు. ఎనలైటికల్ మెథడ్ ,డెవలప్మెంట్ అండ్ వాల్యిడేషన్ ఆఫ్ యాంటీ క్యాన్సర్ అండ్ యాంటీ హైపర్ టెన్షన్ డ్రగ్స్‌బైయాజింగ్ అంశంపై ప్రొఫెసర్ శివరాజ్ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ అందజేసినట్లు తెలిపారు.

రాజీమార్గాన్ని ప్రోత్సహించాలి



మాట్లాడుతున్న జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు న్యాయమూర్తి మహతీవైష్ణవి

చౌటుప్పల్ : కక్షిదారుల్లో రాజీమార్గాన్ని ప్రోత్సహించాలిలిలిలని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి మహతీవైష్ణవి తెలిపారు. జూన్ 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌పై గురువారం పోలీసుల, న్యాయవాదులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లోక్ అదాలత్‌లతో పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. లోక్ అదాలత్‌పై పోలీసులు, న్యాయవాదులు ప్రచారం నిర్వహించి కక్షిదారులను చైతన్యం చేసి కేసులను రాజీ చేసుకునేలా చూడాలన్నారు. సమావేశంలో పలువురు పోలీసులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

చౌటుప్పల్ : స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని బీజేపీ మున్సిపల్ కమిటీ అధ్యక్షురాలు కడారి కల్పనయాదవ్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో బీజేపీ మున్సిపల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిటీని ప్రకటించి వారికి నియామక పత్రాలు అందజేశారు. మున్సిపల్ కమిటీ ఉపాధ్యక్షులుగా పాలెం అశోక్, గోశిక నీరజ, నల్ల శివప్రసాద్, గుండెబోయిన వేణుయాదవ్, వంగాల రమాకాంత్, ప్రధాన కార్యదర్శులుగా బుడ్డ సురేష్, తోకల సాయికుమార్, కార్యదర్శులుగా ముత్యాల పుష్పలతరెడ్డి, పర్నె గాయత్రిరెడ్డి, మలిగె రవి, గోపనబోయిన లింగస్వామి, కోశాధికారి ఊదరి రంగయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, మండల అధ్యక్షుడు కైరంకొండ అశోక్, జిల్లా కార్యదర్శి ఆలె చిరంజీవి, మాజీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, నాయకులు చినుకని మల్లేష్, బాతరాజు సత్యం, కట్ట కృష్ణ, కడవేరు పాండు, అమృతం దశరథ, కడారి అయిలయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికేషన్ పరీక్షలపై అవగాహన

యాదగిరిగుట్ట: ఆశ కార్యకర్తలకు కేంద్ర ప్రభుత్వం సర్టిఫికేషన్ పరీక్షలపై ఆశా వర్కర్లకు నేషనల్ మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆశ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నేషనల్ మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, సమగ్ర ప్రాథమిక ఆరోగ్య శాఖ కన్సల్టెంట్ డాక్టర్ యాంకీ దహీయా, డాక్టర్ దీక్ష మాట్లాడుతూ ఆశల పనితీరును, వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆశ సర్టిఫికేషన్ పరీక్షలను నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆశా నోడల్ పర్సన్ నరేష్, వీణా, స్థానిక పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్లు విలియం కేరీ, పావని తదితరులు పాల్గొన్నారు.

వివరాలు నమోదు చేసుకోవాలి

గుండాల : ఫార్మర్ రిజిస్ట్రీలోరైతులు తమవ వివరాలు నమోదు చేసుకోవాలని ఏఓ శ్రీనివాస్ తెలిపారు. గురువారం మండలంలోని సీతారాంపురంలో ఫార్మా రిజిస్ట్రేషన్ చేసే విధానాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఏఈఓలు రామ్‌సింగ్, శ్రీశైలం, శాంతికుమార్, శ్వేత, సోమప్ప పాల్గొన్నారు.


సమగ్ర విచారణ జరిపించాలి

యాదగిరిగుట్ట : యాదగిరి శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయ ప్రసాద విక్రయశాలలో చింతపండు దొంగతనంపై సమగ్ర విచారణ జరిపించాలని సీపీఐ మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధ డిమాండ్ చేశారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో మండల కార్యవర్గ సభ్యులు మాటూరి మల్లయ్య, ఆరె పుష్ప, మూను కుంట్ల నర్సమ్మ తదితరులున్నారు.


మేడే ముగింపు ఉత్సవాలు

వలిగొండ : మండలంలోని టేకులసోమారం గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో గురువారం మేడే ముగింపు ఉత్సవాలను నిర్వహించారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా రేకల లక్ష్మమ్మ రామయ్యల జ్ఞాపకార్థం వారి కుమారుడు రేకల లక్ష్మీనారాయణ సహకారంతో స్థానిక ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. కార్యక్రమంలో మాటూరి బాలరాజు, రమాదేవి,అలీ షరీఫ్, స్వామి, ముత్యాలు, శ్రీశైలం రెడ్డి ఉన్నారు.

అధికారులు విస్మరించారు.. ఇంటి యజమాని పూడ్చాడు



రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న గుంత



గుంతపై అమర్చడానికి చువ్వలు అల్లుతున్న మురళీధర్‌రావు

చౌటుప్పల్ : రోడ్డుపై గుంత ఏర్పడిన విషయాన్ని పలుమార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి నా ఫలితం లేకపోయింది. ప్రమాదకరంగా మా రడంతో గుంత ఎదుట ఉన్న ఇంటి యజమాని చొరవచూపి సమస్య పరిష్కరించాడు. చౌటుప్పల్ పట్టణంలోని విద్యానగర్‌లో మురళీధర్‌రావు ఇంటి ఎదుట రోడ్డుపై గుంత ఏర్పడింది. ప్రమాదాలు జరుగుతుండటంతో మరమ్మతులు చేపట్టాలని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించకపోవడం వల్ల మురళీధర్‌రావు స్వయంగా గుంతపై చువ్వలు అమర్చి కంకరమాలు పోశాడు. స్వచ్ఛందంగా సమస్య పరిష్కరించిన మురళీధర్‌రావును పలువురు అభినందించారు.

తెరుచుకోని పల్లె దవాఖాన



వైద్యుల కోసం తాళం వేసి ఉన్న పల్లె దవాఖానా ఎదుట ఎదురుచూస్తున్న వృద్ధురాలు

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రానికి దూరంగా ఉన్న గ్రామాల్లోని ప్రజలకు సైతం మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన పల్లె దవాఖానాల్లో వైద్య సేవలు కొరవడుతున్నాయి. పల్లె దవాఖానాలు ఉదయం 9నుంచి సాయంత్రం 4గంటల వరకు తెరిచి వైద్య సేవలు అందించాల్సి ఉంది. కానీ మండలంలోని కప్రాయపల్లిలో పల్లె దవాఖానకు గురువారం ఉదయం 10 గంటల వరకు కూడా తాళం తీయలేదు. అదే గ్రామానికి చెందిన బీసు లక్ష్మమ్మ బీపీ, షుగర్ ట్యాబ్లెట్ల కోసం రాగా దవాఖానాకు తాళం వేసి ఉండడంతో కొద్దిసేపు అక్కడే కూర్చుని వైద్యుల రాక కోసం ఎదురుచూసింది. 10గంటలు దాటినా వైద్యులు, వైద్య సిబ్బంది ఎవరూ రాకపోవడంతో నిరాశతో వెళ్లిపోయింది. వైద్యులు సకాలంలో ఆస్పత్రికి రాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపింది. విషయమై మండల వైద్యాధికారి వంశీకృష్ణను వివరణ కోరగా వైద్యులు, వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.